31వ వసంతంలోకి
# చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
ఆదివారం 07 డిసెంబర్ 2025 పేజీలు : 8

## ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఎన్నికల కోడ్ అమలు



**చురకలు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 6 :** కరీంనగర్ జిల్లా లో గ్రామపంచాయతీ ఎన్నికలు మూడు దశల్లో నిర్వహించనున్న నేపథ్యంలో ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేంతవరకు జిల్లా అంతట ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు.మొదటి దశ పోలింగ్ తో పాటు రెండవ దశ పోలింగ్ పూర్తయిన తరువాత కూడా సంబంధిత గ్రామాలు, మండలాల్లో ఎన్నికల కోడ్ అమల్లోనే ఉంటుందని, మూడవ దశ ఎన్నికల ప్రక్రియ పూర్తయిన తర్వాత మాత్రమే ఎన్నికల ప్రవర్తనా నియమావళి తొలగిపోతుందని తెలిపారు.అందువల్ల మొదటి, రెండవ దశలో ఎన్నికైన అభ్యర్థులు, ఇతరులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించరాదని తెలిపారు. ఏకగ్రీవమైన గ్రామపంచాయతీలలో సైతం ఎన్నికల కోడ్ అమలులోనే ఉంటుందని పేర్కొన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం నిబంధనలు అతిక్రమించిన వారిపై ఎన్నికలకు దూరమయ్యేలా చర్యలు తీసుకోవడంతో పాటు, చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు

# భారతీయ సంస్కృతికి ప్రతీక యోగ

- ◆రాష్ట్ర యోగా పతక విజేతలకు మంత్రుల అభినందన
- ◆జాతీయ స్థాయిలో పతకాలు సాధించాలి
- ◆మంత్రులు బండి సంజయ్ పొన్నం ప్రభాకర్



**చురకలు, ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 6 :** భారతీయ సంస్కృతి సాంప్రదాయానికి ప్రతీక యోగా అని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు శనివారం ఉదయం కరీంనగర్ లోని మహాశక్తి ఆలయంలో ఇటీవల రంగారెడ్డి జిల్లాలోని ఎస్ఎంపీ అంతర్జాతీయ పాఠశాలలో తెలంగాణ యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయిలో పథకాలు సాధించి జాతీయ స్థాయికి ఎంపికైన జిల్లా యోగా క్రీడాకారులను అభినందిస్తూ జాతీయస్థాయిలో కూడా పథకాలు సాధించాలని కోరినారు ప్రపంచానికి భవద్గీతను అందించిన భారతదేశం నేడు యోగాను విశ్వవ్యాప్తంగా అమలు చేయడం భారతదేశము యొక్క కృషి ఎనలేనిదని పేర్కొన్నారు. రాష్ట్ర రవాణా మరియు బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ యోగా సాధన వలన సార్వత్రిక శక్తి ఆధ్యాత్మిక జ్ఞానం కలుగుతుందని మరియు వ్యక్తి పరిపూర్ణకు యోగా దోహదపడుతుందని అన్నారు కావున ప్రతి ఒక్కరూ యోగాలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. యోగాను ముందు తరాల వారికి అందించాలనే లక్ష్యంతో యోగా క్రీడాకారుల సంక్షేమాన్ని గుర్తించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యోగాను స్పోర్ట్స్ కోటాలో చేర్చారని తెలంగాణ యోగా అసోసియేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ అన్నారు. ఎంపికైన క్రీడాకారులు రాంచి లో ఈనెల 27 నుంచి 30 వరకు జరుగు జాతీయ స్థాయి యోగా పోటీల్లో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విప్ ఆది శ్రీనివాస్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మాన కొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవం పల్లి సత్యనారాయణ,సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు వి.అంజనీ కుమార్,జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్షులు నాగిరెడ్డి సిద్ధారెడ్డి, ఉపాధ్యక్షులు కన్న కృష్ణ కార్యదర్శి గుంటి రామకృష్ణ కోశాధికారి పి. స్వరూప చారి,బండ రమణారెడ్డి యోగ కోచులు కిష్టయ్య,ఆనంద కిషోర్,ప్రవీణ్,వీణ తదితరులు పాల్గొన్నారు.

### ప్రజలకు అందుబాటులో ఉండి
# సేవలు అందించాలి



- ◆జగిత్యాల జిల్లా అదనపు ఎస్పి శేషాద్రిని రెడ్డి

**చురకలు విలేకరి, రాయికల్, డిసెంబర్ 6 :** ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్థవంతమైన సేవలు అందించాలనీ జిల్లా అదనపు ఎస్పి శేషాద్రిని రెడ్డి అన్నారు.శనివారం రాయికల్ పోలీస్ స్టేషన్ను జిల్లా అదనపు ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను, స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, నమోదైన కేసుల వివరాలు,స్టేషన్ రికార్డ్ లు తనిఖీ చేశారు.ఈ సందరరేగా అదనపు ఎస్పీగారు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి ఫిర్యాది దారుడితో, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని అన్నారు. మహిళలు,బాలికల భద్రతకు సంబంధించిన కేసుల్లో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు.గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మండల పరిధిలోని గ్రామాలను తరచూ సందర్శిస్తూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహించడానికి కృషి చేయాలని సూచించారు.కేసుల దర్యాప్తు విషయంలో అలసత్వం వహించవద్దని ,ప్రజా ఫిర్యాదులలో ఎటు వంటి జాప్యం చేయకుండా

2లో

## జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా వాహన తనిఖీలు

- ◆ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
- ◆జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**చురకలు విలేకరి, ధర్మపురి/ వెల్గటూర్, డిసెంబర్ 6 :** సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో జగిత్యాల జిల్లాలో పోలీస్ శాఖ తనిఖీలు, భద్రతా చర్యలను కట్టుదిట్టం చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ఈ క్రమంలో ఎస్పీ ధర్మపురి పోలీస్ స్టేషన్ పరిధిలోని జిల్లా బార్డర్ వద్ద ఏర్పాటు చేసిన రాయపట్నం చెక్పోస్టు, వెల్లటూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కిషన్ రావ్ పేట గ్రామంలో గల పోలింగ్ కేంద్రాన్ని స్వయంగా పరిశీలించారు. ఈ సందరరేగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామనీ, అక్రమ నగదు, మద్యం, ఉచిత పంపిణీలు, ఇతర ప్రలోభాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతున్నదని తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన అనుచిత చర్యలకు పాల్పడితే ఎవరికైనా కఠిన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు. సరైన ఆధారాలు లేకుండా భారీ మొత్తంలో నగదు తీసుకెళ్తే సీజ్ చేస్తామన్నారు. అత్యవసర అవసరాలకు తీసుకెళ్తే తగిన బిల్లులు, పత్రాలు వెంట ఉంచుకోవాలని సూచించారు. చెక్పోస్ట్ సిబ్బంది ప్రతి వాహనాన్ని పకడ్బందీగా తనిఖీ చేసి అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. అనంతరం ఎస్పీ వెల్గటూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కిషన్ రావ్ పేట

2లో

## అంబేద్కర్ ఆలోచన విధానం అనుసరనీయం

- ◆జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, డిసెంబర్ 6 :** రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్. అంబేద్కర్ ఆలోచన విధానం అనుసరనీయమని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తా వద్ద అంబేద్కర్ వర్ధంతి సందరరేగా ఆయన విగ్రహానికి స్థానిక నాయకులతో కలసి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగాన్ని అందించిన ఘనత అంబేద్కర్కు దక్కుతుందని, బడుగు బలహీన వర్గాలకు స్వేఛ్ఛ, స్వాతంత్ర్యం, సమానత్వం అందించిన మహానీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్లు గిరి నాగభూషణం, ఆడువాల జ్యోతి లక్ష్మణ్, కమిషనర్ స్పందన, అంబేద్కర్ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో.....**

అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శనివారం

2లో

## బాల్యవివాహాలను నిర్మూలిద్దాం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 6 :** బాల్యవివాహాలను నిర్మూలించే బాధ్యత అందరిపై ఉందని పెద్దపల్లి జిల్లా మహిళా సాధికారిక కేంద్రం సమన్వయకర్త డాక్టర్ దయా అరుణ అన్నారు.ఈ మేరకు శనివారం కమాన్ పూర్ మండల కేంద్రంలోని సిద్దిపల్లి శివశక్తి సంఘాల మహిళలకు బాల్యవివాహాల నిర్మూలన పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లింగ వివక్షత బాలల మరియు మహిళల చట్టాల హక్కులు ఉన్నత విద్య ఫోక్సో చట్టం పై మహిళలకు పూర్తిస్థాయిలో అవగాహన ఉండాలని అన్నారు. ఈ చట్టాలకు గాను ఫోక్సో చట్టం సఖీ సేవలు టోల్ ఫ్రీ నెంబర్లు 1 0 9 8, 181, 112, 14567,155326, నంబర్లకు కాల్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షురాలు పద్మ ,సరస్వతి, సత్యకుమారి, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆలోచన విధానం అనుసరణీయం



**మొదటి పేజీ తరువాయి...**

తహసీల్ చౌరస్తా వద్ద భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో నాయకులు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏసిఎస్ రాజు, అరవ లక్ష్మి, అక్కిన పెల్లి కాశీనాథం, చిట్ల గంగాధర్, సింగం గంగాధర్, ఖుర్షీద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా వాహన తనిఖీలు




**మొదటి పేజీ తరువాయి...**

గ్రామంలో గల పోలింగ్ కేంద్రాన్ని స్వయంగా పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో భద్రతా ఏర్పాట్లు, ప్రహరీ గోడ, విద్యుత్ సదుపాయాలు, తాగునీరు వంటి మౌలిక అవసరాలు ముందుగానే సిద్ధంగా ఉండాలని అధికారులకు సూచించారు. ప్రజలు శాంతియుతంగా ఎన్నికల నిర్వహణకు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి సిఐ రామ్ నరసింహ రెడ్డి, ఎస్ఐలు మహేష్, ఉదయ్, చెక్ పోస్టు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలి

**మొదటి పేజీ తరువాయి...**

బాధితుల పిర్యాదుల పట్ల తక్షణమే స్పందించాలని సంబంధిత పోలీస్ సిబ్బందికి సూచించారు.ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉండాలని,బ్లూ కోల్ట్ ,పెట్రో కార్ సిబ్బంది,100 డయల్ కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు.విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక ద ృష్టి చూపుతూ స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు.పాత నేరస్థుల పై నిఘా పెంచుతూ నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక నిఘా



పెట్టాలన్నారు,ప్రజలతో సత్సంబంధాలను మెరుగు పరచుకుంటూ ప్రజలకు, యువతకు ప్రత్యేకంగా,షీ టీమ్స్,ట్రాఫిక్ నియమాలు,సైబర్ నేరాల నివారణ పై చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు.విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని యువకులను మోసం చేసే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని సూచించారు.అనంతరం సిబ్బంది తో మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ అంతా పరిశుభ్రంగా గా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని ఆదేశించారు.పోలీస్ శాఖ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు.సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని,ఏమైనా ఉంటే తమ ద ృష్టి కి తీసుకొని రావాలి అని సూచించారు.అనంతరం అల్లిపూర్ గ్రామంలో పోలింగ్ కేంద్రాన్ని సందర్శిం చారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ రఘు చందర్, రూరల్ సీ.ఐ సుధాకర్,ఎస్.ఐ సుధీర్ రావు ఏఎస్ఐ దేవేందర్ నాయక్,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన కొండాపూర్ బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు

**-కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఘనంగా ఆహ్వానించిన మంత్రి పొన్నం ప్రభాకర్**

**చురకలు విలేఖరి చిగురుమామిడి డిసెంబర్ 6 :** మండలంలోని కొండాపూర్ బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తోడేటి శ్రీనివాస్, ఎస్సీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షులు శనిగరం రాజయ్య బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా మంత్రి పొన్న ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఘనంగా



ఆహ్వానించారు.అనం తరం తోడేటి శ్రీనివాస్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీలో కొంతమంది నాయ కులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని,గ్రామ శాఖ అధ్యక్షుడిగా తనకు కనీస గుర్తింపు లేకుండా చేశారని, దీంతో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్ష పదవికి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు చెప్పారు . గ్రామ అభివ ృద్ధె లక్ష్యంగా,ప్రజాసేవే ధ్యేయంగా ఒక కొత్త ఆశయంతో ముందుకు వస్తున్న యువకుడు కొండాపూర్ సర్పంచ్ అభ్యర్థి మార్క రాజ్ కుమార్ గౌడ్ ను అత్యధిక



మెజార్టీతో గెలిపించి మంత్రి పొన్నం ప్రభాకర్ కు అప్పగిస్తామని శ్రీనివాస్ స్పష్టం చేశారు. తోడేటి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీలో చేరడం పట్ల కార్యకర్తలు నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# శాంతిభద్రతల రక్షణలో పోలీసులు ముందు ఉండాలి

**-రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా**

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 6 :** శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు ముందు ఉండాలి అని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. శనివారం పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్లను పోలీస్ కమీషనర్ సందర్శించారు.ఇటీవల నూతనంగా ప్రారంభించిన టువంటి పెద్ద పల్లి రూరల్ పోలీస్ స్టేషన్ ను రామగుండం పోలీస్ కమి




షనర్ అంబర్ కిషోర్ ఝా సందర్శించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలలో ఎన్నికల సరళి గురించి నామినేషన్ కేంద్రాలు(క్లస్టర్ల) వద్ద బందోబస్తు గురించి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఎన్ని ఉన్నాయో అధికారులను అడిగి తెలుసుకొని పలు సూచనలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలిపారు, అదేవిధంగా రౌడీషీటర్ల వివరాలు తెలుసుకొని వారి కార్య కలాపాలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. గ్రామ స్థాయిలో పనిచేస్తున్న పోలీస్ సిబ్బంది తమతమ గ్రామాల్లో ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు క ృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిసరాలు శుభ్రంగా ఉంచాలని,రికార్డుల నిర్వహణ,సిబ్బంది క్రమశిక్షణ తో విధులు నిర్వహించాలని, విజబుల్ పోలీసింగ్ నిర్వహించాలని, గ్రామాలలో పెట్రోలింగ్ నిర్వహించాలని,ప్రజల భద్రత శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు వ్యవస్థ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.

# మహిళలను వేధిస్తే కఠిన చర్యలు తప్పవు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ డిసెంబర్ 6 :** మహిళలను వేధిస్తే కఠిన చర్యలు తప్పవని షీ టీం ఇన్చార్జి ఎస్సై లావణ్య అన్నారు. శనివారం రామగుండం సి.పి ఆదేశాల మేరకు,పెద్దపెల్లి షీ టీమ్ వారు, గోదావరిఖని, సంజయ్ గాంధీ నగర్ లోని శ్రీ చైతన్య హై స్కూల్ గ్లోబల్ ఎడ్జి క్యాంపస్ విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం ఇంచార్జ్ ఎస్సై లావణ్య మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్, అనగా డ్రగ్స్ మరియు చెడు అలవాట్లకు అబ్బాయిలు దూరంగా ఉండాలని, అమ్మాయి ల జోలికి వెళ్తే ఎలాంటి చెర్యలు తీసుకోబడుతాయానీ తెలిపారు, ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు మౌనిక, సురేష్, స్నేహలత, మరియు , హెడ్ మాస్టర్ రవి వర్మ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

### -కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్



**చురకలు విలేకరి, కోరుట్ల డిసెంబర్ 6 :** అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్. అన్నారు. శనివారం డా. బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందరరేగా కోరుట్ల పట్టనంలో వారి విగ్రహానికి ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పుష్పమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేద్కర్ కేవలం ఒక నాయకుడు మాత్రమే కాదు... భారత ప్రజాస్వామ్యానికి పునాది వేసిన మహానుభావుడని కొనియాడారు. అణగారిన వర్గాలకు, పేదలకు, బలహీన వర్గాల ప్రజలకు సమాన అవకాశాలు రావాలంటే సమాజం ఎలా ముందుకు సాగాలన్న దానిపై అదుతే దారిని చూపిన దార్శనికుడన్నారు. తెలంగాణలోని ప్రతి పల్లె, ప్రతి పట్టణంలో అంబేద్కర్ ఆలోచనలు, ఆయన చూపిన మార్గం యువతలో స్ఫూర్తిని నింపడం మనందరి బాధ్యత అని, న్యాయం సమానత్వం స్వేఛే సోదరభావం, ఆయన ప్రమాణించిన ఈ విలువలు నేటికీ మార్గదర్శమని, అంబేద్కర్ సిద్ధాంతాలే సమాజాన్ని ముందుకు తీసుకెళ్లే శక్తి అని, పేదల కోసం, పల్లె ప్రజల కోసం విద్యావంతమైన సమాజం కోసం ప్రతి రోజు కట్టుబడి పని చేస్తామని ఎమ్మెల్యే సంజయ్ తెలిపారు.

# తల్లిదండ్రులను విస్మరిస్తే జైలుకే..

### - జగిత్యాల ఆర్డీవో మధుసూదన్



**చురకలు విలేకరి, జగిత్యాల డిసెంబర్ 6 :**వయోవృద్ధులైన తల్లిదండ్రులను పోషించాల్సిన భాధ్యత పిల్లలదేనని విస్మరిస్తే జైలు శిక్ష జరిమానా తదితర చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జగిత్యాల డివిజన్ ఆర్డీవో,వయో వృద్ధుల ట్రిబ్యునల్ చైర్మన్ పి. మధుసూదన్ హెచ్చరించారు. శనివారం ఆర్డీవో ఛాంబర్లో వ ృద్ధుల నిరాధరణ కేసులను విచారించారు. జగిత్యాల రూరల్ మండలం గుల్లపేట గ్రామానికి చెందిన గుర్రాల రాజవ్వ, గొల్లపల్లి మండలం మల్లన్నపేట్ కు చెందిన శేకుట గంగన్న, రాయికల్ మండలం అల్లీపూర్ కు చెందిన దాసరి లక్ష్మిబాయి,కొడిమ్యాల మండలం పూడూర్ కు చెందిన బేతేల్లి వసంత ల కొడుకులు, కోడళ్ళు, కూతుర్లను ఆర్డీవో విచారించారు. వయో వ ృద్ధుల తరపున సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ తన వాదనలు వినిపించారు. ఈ విచారణ ల్లో ఏ. వో. రవికాంత్, సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్‌కుమార్, కౌన్సి లింగ్ అధికారులు పి.హన్మంత్ రెడ్డి, వెల్ ముల ప్రకాష్ రావు,ఎఫ్.ఆర్. వో. కొండయ్య,సెక్షన్ సీనియర్ అసిస్టెంట్ కృషార్చన,తదితరులు పాల్గొన్నారు.

### కరీంనగర్ పోలీస్ కమీషనరేట్‌లో

# ఘనంగా 63వ హెూంగార్డ్ వ్యవస్థాపక దినోత్సవం

**చురకలు ప్రతినిధి,కరీంనగర్ ,డిసెంబర్ 06 :** కరీంనగర్ పోలీస్ కమీషనరేటు కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్‌లో శనివారం 63వ హెూంగార్డ్ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం హెూంగార్డుల అమూల్య సేవలను ప్రశంసిస్తూ ప్రత్యేక సందేశం ఇచ్చారు.ఈ సందరరేగా సీపీ మాట్లాడుతూ, హెూంగార్డ్ వ్యవస్థ దేశవ్యాప్తంగా శాంతి భద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తోందని ఉదౌటించారు. మన దేశంలో ఈ వ్యవస్థను 1946లో బాంబేలో ఏర్పాటు చేశారని గుర్తుచేశారు.”అత్యవసర పరిస్థితులలో తక్షణ స్పందన, సమర్థవంతమైన బందోబస్తు విధులు, మరియు ప్రజా రక్షణ చర్యల్లో హెూంగార్డుల సేవలు అమూల్యం” అని సీపీ కొనియాడారు.విధుల్లో అంకితభావం మరియు ప్రతిభ కనబరిచిన హెూంగార్డులను సీపీ ప్రత్యేకంగా అభినందించారు. వారికి జ్ఞాపికలు మరియు ప్రశంసాపత్రాలు అందజేసి సత్కరించారు.ఈ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వాలీబాల్ మరియు ఇతర క్రీడా పోటీల్లో విజయం సాధించిన సిబ్బందికి ట్రోఫీలు, బహుమతులు ప్రదానం చేశారు. క్రీడా కార్యక్రమాలు సిబ్బందిలో శారీరక సామర్థ్యం మరియు మానసిక ఉల్లాసం పెంపొందించడంలో తోడ్పడతాయని సీపీ పేర్కొన్నారు.ఈ



కార్యక్రమంలో అదనపు డీసీపీలు శ్రీ వెంకటరమణ, శ్రీ భీం రావు, ఏసీపీలు శ్రీ విజయకుమార్, శ్రీ వెంకటస్వామి, శ్రీ యాదగిరిస్వామి, హెూంగార్డు ఆర్.ఐ. శ్రీ శ్రీధర్ రెడ్డితో పాటు ఇతర ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐ.లు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ7,8 తేదీల్లో నీటి సరఫరాలో అంతరాయం

**చురకలు విలేఖరి వీణవంక డిసెంబర్ 06 :** వీణవంక మండలంలోని చల్లూరు మిషన్ భగీరథ గుట్ట వద్ద జి.ఎల్.బి.ఆర్ మిషన్ భగీరథ ప్రధాన పైపులైన్ 450 డిటి లీకేజీ కావడంతో పైప్ లైన్ మరమ్మ తుల నిమిత్తం ఆదివారం,సోమవారం



రెండు రోజులు మిషన్ భగీరథ నీటి సరఫరా లో అంతరయం కలుగుతుంది. గ్రామపంచాయతీలో లోకల్ నీటిని వినియోగించుకోవాలని మిషన్ భగీరథ శాఖ ఈ ఈ రామ్ కుమార్ తెలిపారు.

## పాశిగామ జిపి 8వ వార్డు ఎకగ్రీవం



**చురకలు, విలేఖరి,వెల్గటూర్, డిసెంబర్ 6 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం పాశిగామ గ్రామ పంచాయితీ 8వ వార్డు సభ్యురాలిగా ఉపారపు పద్మ రాజయ్య ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు.ఈ వార్డు నుండి ఒకటే నామినేషన్ రావడంతో ఏకగ్రీవం కావడంతో గ్రామస్థులు పద్మను సన్మానించి అభినందించారు.

## జీవిత బీమాతో కుటుంబాల్లో ధీమా

### -డీజీఎం గంగుల సతీష్




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 6 :** జీవిత బీమా తో ఆ కుటుంబాల్లో ధీమా ఉంటుందని శ్రీరాం లైఫ్ ఇన్సూరెన్స్ డిజిఎం గంగుల సతీష్ అన్నారు.శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ పెద్దపల్లి బ్రాంచ్ నందు బీమా చెక్ శనివారం అందజేశారు.చర్లపల్లి గ్రామానికి చెందిన మాదాసు మల్లయ్య శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ డివో చంద్రమౌళి గారి ద్వారా ఏఐపి ప్లాన్ 32705/- రూపాయల పాలసీ తీసుకోవడం జరిగింది. పాలసీ తీసుకున్న 7నెలలకి మల్లయ్య అనారోగ్య సమస్య ద్వారా మరణించడం జరిగింది.ఇందుకు గాను శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా మంజూరు అయిన 5,73, 750/- రూపాయల చెక్కుని నామిని అయిన మాదాసు సునీతకి కంపెనీ డీజీఎం గంగుల సతీష్ కుమార్ ద్వారా అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్‌ఎం వెంకట్రాజం సార్, బ్రాంచ్ మేనేజర్ మహేందర్.సేల్స్ మేనేజర్ నరేష్ ,డెవోలోప్మెంట్ ఆఫీజర్స్ చంద్రమౌళి,నరసింహం,సేల్స్ ఆఫీసర్స్ సింహాచలం జగన్, మోతె వెంకటేష్, క్యాతం యోనా తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ ట్రాఫిక్ పోలీస్ తనిఖీలు

### -నెంబర్ ప్లేట్ లేని 73 వాహనాలపై జరిమానా



**చురకలు ప్రతినిధి,కరీంనగర్, డిసెంబర్ 06 :** కరీంనగర్ పోలీస్ కమీషనర్ శ్రీ గౌష్ ఆలం ఆదేశాల మేరకు, శనివారంనాడు కరీంనగర్ ట్రాఫిక్ పోలీస్ అధికారులు నగరంలో విస్తృత వాహనాల తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ తనిఖీలలో, ముఖ్యంగా కరీంనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలలో, సరైన నెంబర్ ప్లేట్లు (రిజిస్ట్రేషన్ ప్లేట్లు) లేని వాహనాలపై ప్రత్యేక ద ృష్టి సారించారు. ఈ సందరరేగా మొత్తం 73 వాహనాలను గుర్తించి, వాటి యజమానులపై మోటార్ వాహనాల చట్టం ప్రకారం జరిమానాలు విధించారు. జరిమానాలు విధించిన అనంతరం, ఆయా వాహనాలకు తక్షణమే సరైన నెంబర్ ప్లేట్లను బిగింపజేసి పంపినట్లు కరీంనగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టరు శ్రీ కరీంఉల్లాఖాన్ తెలిపారు.ఈ సందరరేగా ఇన్స్పెక్టర్ కరీంఉల్లాఖాన్ మాట్లాడుతూ, పౌరులు రోడ్డు భద్రతా నియమాలను, ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, సరైన నెంబర్ ప్లేట్లు కలిగి ఉండటం చట్ట ప్రకారం అత్యవసరమని, భవిష్యత్తులో కూడా ఇటువంటి తనిఖీలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.

# శాంతి,ప్రజా భద్రతలలో హెూంగార్డు అధికారుల పాత్ర కీలకం

**-హెూంగార్డ్ అధికారుల పనితీరు ప్రశంసనీయం**
**-జిల్లా ఎస్పీ.మహేష్ బి.గితే**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 06 :** హెూంగార్డుల పనితీరు ప్రశంసనీయమని,విధి నిర్వహణలో హెూంగార్డుల త్యాగాలు మరువలేనివని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే పేర్కొన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలోని పరేడ్ మైదానంలో శనివారం 63వ హెూంగార్డు రైసింగ్ డే వేడుకల సందర్భంగా హెూంగార్డ్ సిబ్బంది పరేడ్ నిర్వహించడం జరిగింది. ఈపరేడ్ కి జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపిఎస్. ,ముఖ్య అతిథులుగా హాజరై గౌరవ




వందనం స్వీకరించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ... జిల్లాలో విధులు నిర్వహిస్తున్న హెూంగార్డుల పనితీరు ప్రశంసనీ యమని, హెూంగార్డులు పోలీస్‌శాఖలో అంతర్గత భాగమని, పోలీసులతో పాటే నిరంతరం తమ సేవలను అందిస్తు న్నారని,ప్రతి పోలీస్ స్టేషన్లో పోలీసు సిబ్బందితో బాటు విధులు నిర్వహిస్తున్నారని,క్లిష్ట పరిస్థితులలో కూడా వివిధ బందోబస్తు విధుల్లో చాలా సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తు న్నారన్నారు. హెూమ్ గార్డ్స్ అధికారులు,సిబ్బంది ఎవరికైన సమస్యలు ఉంటే నేరుగా తనని సంప్రదించవచ్చని,రాష్ట్ర పోలీస్ శాఖ సిబ్బంది కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. విధి నిర్వహణ సమయంలో అప్రమత్తంగా ఉండాలని,హెూమ్ గార్డ్ సిబ్బంది ప్రతి డ్యూటీని బాధ్యతగా నిర్వహించే వారి క్రమశిక్షణ,సేవాసూర్తీ పోలీస్ శాఖకు గర్వకారణం అన్నారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన హెూం గార్డులకు ప్రశంస పత్రాలు, మెమోంటోస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య,డిఎస్పీ నాగేంద్రచారి,సి.ఐ లు కృష్ణ మొగిలి,నాగేశ్వరరావు,రవి, ఆర్.ఐలు మధుకర్,యాదగిరి,రమేష్, ఎస్.ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

# పారదర్శకంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపు

**-క్షేత్ర స్థాయిలో విచారణ జరిగిన తర్వాతే ఎంపిక**
**ఫిర్యాదులు వస్తే విచారణ చేస్తాం**
**-హుజురాబాద్ మునిసిపల్ కమిషనర్ సమ్మయ్య**



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, డిసెంబర్ 6 :** హుజురాబాద్ పట్టణంలో గణేష్ నగర్ లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించడంలో పూర్తి పారదర్శకంగా వ్యవహరించామని, క్షేత్ర స్థాయిలో సిబ్బంది దరఖాస్తులపై సమగ్ర విచారణ చేసి లబ్దిదారులను ఎంపిక చేసారని హుజురాబాద్ మునిసిపల్ కమిషనర్ సమ్మయ్య తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కొంతమంది ఇళ్లున్న వారిని కూడా ఎంపిక చేసారని సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంపై అయన స్పందించారు. ఎంపికపై ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా తప్పకుండా తిరిగి విచారణ చేస్తామని తెలిపారు. ఇళ్ళు లేని అర్హులకు కేటాయించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. క్షేత్ర స్థాయిలో విచారణ జరిగిన తర్వాతే.. ఉన్నతాధికారులకు లిస్టు పంపామని, వారి ఆదేశాల మేరకే లబ్ధిదారుల ఎంపిక జరిగిందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కూడా హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలో చురుగ్గా జరుగుతోందని కమిషనర్ సమ్మయ్య వెల్లడించారు.

# బాల్య వివాహాల నిర్మూలన అందరి బాద్యత

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 6 :** మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లాలోని ధర్మారం మండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్ %a% జూనియర్ కాలేజ్ నందు విద్యార్థులకు మరియు మండల సమైక్య మీటింగ్ నందు విలేజ్ ఆర్గనైజర్ అధ్యక్షులకు మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బాల్య వివాహ నిరోధక చట్టం పై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా మహిళ సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ సుచరిత మాట్లాడుతూ బాల్య వివాహం చేయడం వాటిని ప్రోత్సహించడం చట్టం ప్రకారం నేరమని స్పష్టం చేశారు. విద్యార్థులకు బాలల హక్కులు బాల కార్మిక వ్యవస్థ సోషల్ మీడియా పై అవగాహన కల్పించారు. సమాజంలో బాల్యవివాహాలు నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు .బేటి బచావో బేటి పడావో యొక్క ప్రాముఖ్యతను ఆడపిల్ల చదువు ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగింది. 18 సంవత్సరాలు నిండక ముందు పెళ్లి చేసుకున్నట్లయితే వాటి వల్ల కలిగే మానసిక, శారీరక, ఆర్థిక సామాజిక మరియు ఆరోగ్యపరంగా కలిగే నష్టాలను దుష్ప్రభావాలను మహిళలకు వివరంగా తెలియజేశారు. బాల్య వివాహాలకు అరికట్టడానికి



ఉపయోగపడే హెల్ప్ లైన్ నెంబర్ 1098 గురించి మరియు మహిళలకు సంబంధించిన హెల్ప్ లైన్ నెంబర్ 181 గురించి వివరించారు. నషముక్త భారత్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ శ్యామల మాట్లాడుతూ యువత మత్తుకి అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని మత్తు ప్రభావ అంశాలపై మరియు దానికి సంబంధించిన టోల్ ఫ్రీ నెంబర్ 14446 పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏటీఎం పోశం, స్కూల్ హెడ్ మిస్ట్రెస్ సుహాసిని, సీసీ విజయలక్ష్మి మరియు సతీష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# నేత్రదాత మూల వెంకట్ రెడ్డి సంస్మరణ సభ

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ డిసెంబర్ 6 :** నేత్రదాత మూల వెంకటరెడ్డి సభ రామగుండం కార్పొరేషన్ లోని 8 ఇంక్లైన్ కాలనీ సంతోష్ నగర్ లో శనివారం జరిగింది. వారి స్వగృహంలో సదాశయ ఫౌండేషన్ కాలనీ పట్టణ అధ్యక్షుడు అనంత రాములు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్



గౌరవాధ్యక్షులు మారెల్లి రాజిరెడ్డి పెద్దపెల్లి జిల్లా మహిళా అధ్యక్షురాలు వెల్ది కవిత, సభ్యులు రాజమహేందర్ రెడ్డి ,రెడ్డి సంఘ అధ్యక్షుడు రామ్ రెడ్డి , మూల విజయ రెడ్డి, బంధువులు మిత్రులు పాల్గొని నేత్రదాతకు నివాళు లు అందించారు, నేత్రదానం చేసి ఇద్దరు అందులకు చూపు ప్రసాదించి నటువంటి వెంకట్ రెడ్డి కుటుంబ సభ్యులు భార్య సూరమ్మ ,కుమారుడు, వేణుగోపాల్ రెడ్డి, కూతురు అల్లుడు నవ్య,భాస్కర్ రెడ్డి గార్లను అభినందిస్తూ వారికి అభినందన పత్రం అందించడం జరిగింది. వీరిని సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ,కార్యదర్శి లింగమూర్తి ,గౌరవ సలహా దారు నూక రమేష్,లయన్స్ క్లబ్ ఆఫ్ కమాన్పూర్ అధ్యక్షులు సాన రామకృ ష్ణారెడ్డి అభినందనలు తెలియజేశారు.

# రాజీ మార్గమే రాజ మార్గం

**-ఇన్చార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి బి.పుష్పలత**






**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 06 :** రాజీ మార్గమే రాజ మార్గమని, సమాజంలోని తల్లిదండ్రుల యొక్క కుటుంబ కలహాల వల్ల పిల్లల యొక్క మానసిక ఎదుగుదలకు ఆటంకం కాకుండా ఉండాలని ఇన్చార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికర సంస్థ అధ్యక్షురాలు శ్రీమతి. బి.పుష్పలత అన్నారు. శనివారం జిల్లా కోర్టు సముదాయంలో రాజన్న సిరిసిల్ల బార్ అసోసియేషన్ న్యాయవాదులతో సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందరరేగా గౌరవ జిల్లా జడ్జి మాట్లాడుతూ కేసులు పరస్పర అంగీకారంతో పరిష్కారమవడం ద్వారా ప్రజలు దీరకాలిక న్యాయ ప్రక్రియల నుంచి విముక్తి పొందుతారని తెలిపారు. బార్ అసోసియేషన్ సభ్యులు లోక్ అదాలత్‌లో మరిన్ని కేసులను పరిష్కారానికి పంపేందుకు సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి, సిరిసిల్ల/ఇన్చార్జి కార్యదర్శి . పి.లక్ష్మణాచారి,సీనియర్ సివిల్ జడ్జి, వేములవాడ శ్రీ.అజయ్ కుమార్ జాదవ్, సిరిసిల్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ.జూపల్లి శ్రీనివాసరావు న్యాయవాదులు పాల్గొన్నారు.

# పెగడపల్లి మండలంలో ముగిసిన నామినేషన్ల పరిశీలన

**చురకలు విలేఖరి పెగడపల్లి, డిసెంబర్ 06 :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని 23 గ్రామ పంచాయతీలకు, 216 వార్డ్ మెంబర్లకు మూడో విడతలో ఎన్నికలు నిర్వహించనుండగా, శుక్రవారంతో నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. పెగడపల్లి మండల పరిధిలోని ఎనిమిది క్లస్టర్ నామినేషన్ కేంద్రాల లో సర్పంచ్ కు, వార్డ్ మెంబర్ కు దాఖలు చేసిన నామినేషన్ పత్రాలను శని వారం అధికారులు పరిశీలించారు. 23 గ్రామ పంచాయతీలకు గాను 120 సర్పంచ్ నామినేషన్ పత్రాలు,216 వార్డ్ మెంబర్ స్థానాలకు 519 నామినేషన్ పత్రాలు సరిగా ఉన్నట్లు ఎంపిడిఓ ప్రేమ్ సాగర్ శనివారం సాయంత్రం తెలిపారు.

# అందరికీ ఆదర్శం అంబేద్కర్



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 6 :** అందరికీ ఆదర్శం బాబాసాహెబ్ అంబేద్కర్ అని అంబేద్కర్ అవార్డు గ్రహీత జూలపల్లి గ్రామ నివాసి ఇరుగు రాళ్ల శ్రీనివాస్ అన్నారు. కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఆదర్శనగర్లో గల విగ్రహానికి అంబేద్కర్ 69వ వర్ధంతి సందరరేగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అందరికీ ఆదర్శం అంబేద్కర్ అని పలువురు వ్యాఖ్యానించారు. ఆయన రాజ్యాంగంతోనే నేడు రిజర్వేషన్లు అవుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బోల్లెపల్లి శంకర్ గౌడ్, కల్లేపల్లి నర్సింగం, శివ శంకరయ్య, కుక్క చంద్రమౌళి, బొమ్మగాని అనిల్ గౌడ్, పోల్ దాసరి సాయికుమార్, వెంకటి ,రాజమల్లు, పోచం, చందర్, గ్రామ కార్యదర్శి అంబటి శంకర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు చేరువగా సేవలను అందించడమే ఎంఐఎం లక్ష్యం

**-59వ డివిజన్లో పేదల సౌకర్యార్థం రేషన్ బియ్యం రవాణాకు ఆటోల ఏర్పాటు**
**-జెండా ఊపి ప్రారంభించిన ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్**




**చురకలు విలేకరి,కరీంనగర్, డిసెంబర్ 06 :** రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అందించే రేషన్ బియ్యం వారి ఇంటి వద్దకు ఇబ్బంది కలగకుండా చేరవేయడం కోసం నగరంలోని 59 డివిజన్ ముకరంపుర ప్రాంత ప్రజల సౌలభ్యం కోసం తాజా మాజీ కార్పొరేటర్ అఖీల్ ఫిరోజ్ ఆధ్వర్యంలో ఉచితంగా ఏర్పాటుచేసిన ఆటోలను ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ జెండా ఊపి ప్రారంభించారు.ఇదే డివిజన్లో సుమారు కోటి రూపాయల వ్యయంతో సైడ్ డ్రైనేజీ, సిసి రోడ్ల నిర్మాణం పనులను సైతం గులాం అహ్మద్ హుస్సేన్ పరిశీలించారు.ఈసందరరేగా ఆయన మాట్లాడుతూ ఎంఐఎం పార్టీ నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కుల మతాలకు తేడా లేకుండా సేవలందించడమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ముకరంపుర ప్రాంతంలో ఉచితంగా రేషన్ బియ్యం తమ గమ్యస్థానానికి చేరుకునే విధంగా తన సొంత ఖర్చులతో డివిజన్ ప్రజల సౌకర్యార్థం ఆటోలను ఏర్పాటు చేయడంపై అఖీల్ ఫిరోజ్‌ను అభినందించారు. బుకరంపురా ప్రాంత వాసుల సమస్యలను జిల్లా కలెక్టర్ ద ృష్టికి మున్సిపల్ కమిషనర్ ద ృష్టికి తీసుకెళ్లి సైట్ డ్రైనేజీ నిర్మాణం కోసం సిసి రోడ్డు నిర్మాణం కోసం సుమారు కోటి రూపాయల ను మంజూరు చేయించి, నిర్మాణ పనులు చేపట్టడం వాటిని త్వరితగతిన పూర్తి చేయడానికి పూనుకోవడం హర్షనీయమన్నారు. ఇదే ఎంఐఎం పార్టీ నీతి నిజాయితీ నిబద్ధత ప్రజాసేవకు దార్శనికతకు మారుపేరుగా నిలుస్తుందన్నారు.ఎంఐఎం పార్టీ నాయకులు నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారం చేయడంలో ఎల్లప్పుడూ ముందుంటారని చెప్పారు. ఈకార్యక్రమంలో..ఎం.ఏ మాజిద్ ఉస్మాని,హాజీ ఉస్మాని, బలరాం, అమాన్ అబ్బాస్, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.



# బిజెపి అధికారంలోకి రావడానికి కారణం బాబ్రీ మస్జిదే

**-డిసెంబర్ 6 ముస్లింలకు.. దళితులకు బ్లాక్ డే**
**-అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని బిజెపి తుంగలో తొక్కుతోంది**
**-ఒక బాబ్రీ మజీద్‌ను కూలిస్తే..వేలాది మజీద్‌లు నిర్మాణం అయ్యాయి**
**-ప్రళయదినం వరకైనా తిరిగి బాబ్రీ మస్జిదే నిలుస్తుంది**
**ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్**



**చురకలు విలేకరి,కరీంనగర్, డిసెంబర్ 06 :** దేశంలో బిజెపి అధికారంలోకి రావడానికి ప్రధాన కారణం బాబ్రీ మస్జిదేఅని,ఆనాడు మొఘల్ రాజు బాబర్ పేరిట మస్జిద్ నిర్మాణం జరుగకుంటే,నేడు దేశంలో బిజెపి ఉనికి లేకుండా ఉండేదని ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్‌హుస్సేన్ సంచలన వ్యాఖ్యలు చేశారు.శనివారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతిని పురస్కరించుకొని నగరంలోని కోర్టు చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అభివ ృద్ధి అంశాన్ని మరిచి కేవలం బాబ్రీ మసీద్ అంశాన్ని లేవనెత్తి బిజెపి దేశంలో అధికారంలోకి వచ్చిందన్నారు. డిసెంబర్ 6వ తేదీ దేశంలోని దళితులకు, ముస్లింలకు మానని గాయంగా చరిత్రలో నిలిచి పోతుందని ఈరోజు దళితులకు, ముస్లింలకు బ్లాక్ డే అని అభివర్ణించారు.బాబాసాహెబ్ అంబేద్కర్ మరణం, బాబ్రీ మజీదు కూల్చివేత ఈరెండు అంశాలు డిసెంబర్ 6నే జరగడం దురద ృష్టకరమన్నారు. దేశాన్ని పాలిస్తున్న బిజెపి ప్రభుత్వం, దేశ పౌరుల హక్కులను కాలరాస్తూ రాజ్యాంగాన్ని సైతంతుంగలో తొక్కు తోందనివిమర్శించారు.ఆనాడు బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి దేశ పౌరులకు స్వేఛ్ఛసమాన హక్కులు కల్పించకపోతే బిజెపి, ఆర్ఎస్ఎస్ మూకలు పెట్రేగిపోయి జీవించే హక్కును హరించే వాళ్ళని ఆరోపించారు. దళిత విద్యావంతులు, మేధావులు, న్యాయ కోవిదులు, బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ లాంటి రాజకీయ వేత్తలు ఉండబట్టే దేశంలో దళితులు ముస్లింలు స్వేఛ్ఛవాయువులు పిలుస్తున్నారని చెప్పారు.ఒక బాబ్రీ మసీదును కూల్చి బిజెపి, సంఘ్ పరివార్ పైశాచిక ఆనందం పొందిందని నేటికీ బాబ్రీ మజీద్ గాయం దేశ ముస్లింల గుండెల్లో ఇంకా మానలేదన్నారు.ఒక బాబ్రీ మసీదును కూలిస్తే దేశంలో వేలాది మస్జిదులు నిర్మాణమయ్యాయని పేర్కొన్నారు. ప్రళయ దినం వరకైనా బాబ్రీ మజీదు, అదే స్థానంలో మస్జిద్‌గానే నిలుస్తుంద న్నారు.దేశంలో దళితులను ముస్లింలను అభద్రతాభావం లోకి నెట్టేసి బిజెపి గద్దెనెక్కుతుంద న్నారు.దేశంలో దళితులు ముస్లింలు ఒక్కటైతే, రాజ్యాధికారం సాధించు కోగలమని, తద్వారా సంఘ్ పరివార్, బిజెపికి గుణపాఠం నేర్పిన వాళ్ళమవుతామన్నారు. ఈకార్యక్రమం లో ఎంఐఎం నాయకుడు అన్నేమల్ల సురేష్, పాఠకుల భూమయ్య,సముద్రల అజయ్, రొండి అరుణ్,గజ్జెల రవీందర్, దళిత, రాజకీయ,కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా బిఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ డిసెంబర్ 6 :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 69 వర్ధంతి వేడుకలు మంథని ఆర్,టి,సి డిపో అధ్యక్షులు శనిగరపు సదయ్య ఆధ్వర్యంలో శనివారం ఆర్ టి సి డిపోలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన డిపో మేనేజర్ శ్రవణ్ కుమార్, హెడ్ గార్డ్ సాగర్ రెడ్డి లు మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకుని నేటి యువత ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిపో కార్యదర్శి మంత్రి పోచయ్య, ఇతర ఆర్ టి సి ఉద్యోగులు పాల్గొన్నారు.



## అన్ని దానల్లో కెల్లా అన్నదానం గొప్పది

**-ప్రముఖ ఇంజనీర్, లయన్ కొంగ మోహన్**



**చురకలు ప్రతినిధి,హనుమకొండ డిసెంబర్ 06 :** హనుమకొండ సర్క్యూట్ గెస్ట్ హౌస్ రోడ్ లోని స్పందన దివ్యాంగుల కేంద్రంలో శనివారం వరంగల్ ఇంజనీర్స్ అసోసియేషన్ సెక్రటరీ లయన్ కొంగ మోహన్ మనువరాలు కొంగ మహాశ్రీ జన్మదిన సందర్భంగా అన్నదానం చేశారు. లయన్ కొంగ మోహన్ మాట్లాడుతూ దివ్యంగులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని హామి ఇచ్చారు. అన్ని దానల్లో కెల్లా అన్న దానం గొప్పదన్నారు. దివ్యాంగులను సమాజములో చిన్న చూపు చుడాద్దని కోరారు. లైన్స్ క్లబ్ అఫ్ హనమకొండ కార్యదర్శి వివేకానంద, పూర్వ అధ్యక్షులు జి. సత్యనారాయణ రావు,లయన్ ఇమ్మడి క్రిష్ణ మూర్తి,స్పందన నిర్వాహకులు సుచరిత రెడ్డి పాల్గొన్నారు.

## 26 గ్రామ పంచాయతీలకు 225 నామినేషన్లు




**చురకలు విలేఖరి వీణవంక డిసెంబర్ 06 :** వీణవంక మండలంలో మూడో విడత సర్పంచ్ ఎన్నికలు జరుగుతున్నాయి. వీణవంక మండలంలో 26 గ్రామ పంచాయతీ సర్పంచ్లకుగాను 225 మంది సర్పంచ్ అభ్యర్థులుగా నామినేషన్ వేశారు.మండలంలోనీ 246 వార్డ్ మెంబర్లుగాను 753 మంది వార్డ్ మెంబర్లుగా నామినేషన్ వేశారనీ వీణవంక ఎంపీడీవో శ్రీధర్ తెలిపారు.సర్పంచ్ గా కోర్కల్ అత్యధిక 20 నామినేషన్లు వేసారు.లస్మక్కపల్లిలో 3 నామినేషన్లు వేశారు.

## మంత్రి శ్రీధర్ బాబు చేస్తున్న అభివృద్ధి గెలిపిస్తుంది



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 6 :** రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి చేస్తున్న అభివ ృద్ధి పనులే తమను గెలిపిస్తాయి అని గుండారం కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న సర్పంచ్ అభ్యర్థి పిడుగు శంకర్ అన్నారు. ఈ మేరకు గుండారం రాజాపూర్ గ్రామాల్లో కాంగ్రెస్ కార్యకర్తలతో భారీ ఎత్తున ప్రచారం నిర్వహించారు.ఈ సందరరేగా శంకర్ మాట్లాడుతూ గుండారంలో 133/11 సబ్స్టేషన్, ప్రభుత్వ జూనియర్ కళాశాల,గుండారం రిజర్వాయర్ టు టిఎంసి ఎత్తిపోతల పథకం,చేయడం జరిగిందని పేర్కొన్నారు.అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు సూత్రాలకు పథకాన్ని అమలు చేస్తుందని నేడు ప్రజలు కాంగ్రెస్ వైపే ఉన్నారని ఆయన పేర్కొన్నారు.మహిళలకు ఉచిత బస్సు ఉచిత విద్యుత్తు గ్యాస్ సిలిండర్ పై సబ్సిడీ తదితర వాటిపై ప్రజలకు లాభం చేకూరుతుందని పేర్కొన్నారు. గుండారం ఓటర్లు తనను ఆదరించాలని పేర్కొన్నారు.ఆయన వెంట మాజీ సర్పంచులు ఆడవాళ్ళ చంద్రయ్య, పెరుగు నరసయ్య,ఏఎంసీ డైరెక్టర్ ఎంఏ రఫీ,గరిగంటి కిట్టు,అంబిరి రాజేందర్,గోపాల కొమురయ్య,ముకుంద శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

# సింగాపురం బరిలో సీనియర్ నేత "ఈరెల్లి సమ్మయ్య"

**-అందరికి సుపరిచితుడు సమ్మయ్య**



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, డిసెంబర్ 6 :** హుజురాబాద్ మండలం సింగాపురం లో సీనియర్ నాయకుడు ఈరెల్లి సమ్మయ్య సర్పంచ్ గా పోటీ చేస్తున్నారు. ఐతే ఈ గ్రామంలో 13 మంది నామినేషన్లు వేశారు.ఈ స్థానం ఎస్సి జనరల్ అయింది.ప్రముఖ నాయకులు దివంగత మాజీ ఎంపీ సింగాపురం రాజేశ్వర్ రావు,మాజీ ఎంపీ కెప్టెన్ లక్ష్మీకాంతరావు,మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్, కాంగ్రెస్‌నేత వొడితల ప్రణవ్ ఈ గ్రామం నుండి ప్రాతినిధ్యం వహిస్తు న్నారు.ఇక్కడ పోటీ ఆసక్తికరంగా మారింది ఇక్కడ గతంలో ఎంపిటిసిగా పనిచేసిన సేవలందిన సమ్మయ్య "సింగాపురం"కుటుంబానికి విధేయుడి గా ఉంటూ వస్తున్నారు.మరోవైపు అందరు నాయకులతో,అన్ని పార్టీల నేతలతో సన్నిహిత సంబంధా లున్నాయి .ప్రజలతో మమేకమై పనిచేసిన అనుభవం ఉంది.హుజురాబాద్ ప్రాంతంలో ఈరెల్లి సమ్మయ్య అంటే తెలియనివారు ఎవరూ ఉండరు. మొదట కాంగ్రెస్‌లో,తదనంతరం బి ఆర్ఎస్‌లో క్రియాశీలకంగా పనిచేసారు. బి ఆర్ ఎస్ ఈటల రాజేందర్ ఉన్న సమయంలోనూ ఆయనతో కలిసి పనిచేసారు.గత ముప్పై ఏళ్లుగా సమ్మయ్య ప్రజాజీవితంలో ఉన్నారు. గతంలో ఎంపిటిసిగా అభివృద్ధి కార్యక్రమాలకు కృషి చేసారు. వివాద రహితునిగా, అజాత శత్రువుగా పేరుతెచ్చుకున్నారు.ఈ సారి రిజర్వేషన్ కలిసి వచ్చిందని,తనను ఆశీర్వదించాలని అయన ఇంటింటికి తిరిగి వేడుకుంటూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. గ్రామంలో ముఖ్యనేతలు సమ్మయ్యకు బహిరంగంగా మద్దతు ఇస్తున్నారు. సమ్మయ్యకు సింగాపురం లో గెలుపు అవకాశాలు మెండుగా ఉన్నట్లు తెలుస్తోంది.

**అవకాశం ఇవ్వండి - గ్రామాభివృద్ధికి కృషి చేస్తా : సమ్మయ్య**

సింగాపురం సర్పంచ్ గా అవకాశం ఇస్తే.. గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని ఈరెల్లి సమ్మయ్య అన్నారు. శనివారం అయన విలేకరులతో మాట్లాడుతూ.. రిజర్వేషన్ తనకు కలిసి వచ్చిందని, దివంగత పెద్ద దొర రాజేశ్వర్ రావు వద్ద, కెప్టెన్ లక్ష్మీకాంత రావు వద్ద తాను పనిచేశానని అయన తెలిపారు. గతంలో ఎంపిటిసిగా పనిచేసిన అనుభవం ఉందని, తనను ప్రజలు ఆశీర్వదించాలని, తాను సర్పంచిగా గ్రామ ప్రజలకు తలలో నాలుకలా ఉంటూసేవ చేస్తానని, గ్రామాభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు.

## "కృష్ణవేణి"లో ఫుడ్ ఫెస్ట్



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 6 :** రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ మరియు బేగంపేట లోని సాయి ప్రగతి విద్యానికేతన్‌లో ప్రీ-ప్రైమరీ విద్యార్ధిని విద్యార్థులచే ఫుడ్ ఫెస్టివల్ ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సుమారు 500 మంది విద్యార్థులు వివిధ రకాలైన తిను బండారాలు, స్వీట్స్,తెలంగాణ పిండి వంటలు మరియు చికెన్ బిర్యాని,వెజ్ బిర్యానీలుతీసుకురావడం జరిగింది.ఇట్టి కార్యక్రమం నకు తల్లిదండ్రుల నుండి మంచి ఆదరణ లభించింది. సుమారు 400 మంది పేరెంట్స్ ఈ కార్యక్రమం నకు హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమం నకు ప్రీ-ప్రైమరీ విద్యార్థుల డ్యాన్సులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి పేరెంట్ కి పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, ప్రిన్సిపాల్ బర్ల శ్రీనివాస్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఓసీ1లో అంబేద్కర్‌కు ఘన నివాళి

**-బలహీన వర్గాల వికాసానికి పాటుబడిన మహానేత బి.ఆర్ అంబేద్కర్**

**-ఐఎన్టియుసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 6 :** సింగరేణి ఆర్జి3 ఓసి1 గనిలో డా. బీఆర్ అంబేద్కర్ గారి వర్ధంతి సందర్భంగా ఐఎన్టియుసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో ఓసి1 ఆపరేషన్స్ సైట్ ఆఫీసులో భోజన విరామ సమయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. తోటి కార్మికులు అధికారులు ఉద్యోగులతో కలిసి పాల్గొని మాట్లాడుతూ, మహానేత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు జ్ఞానం, ఆయుధం, సమానత్వం, న్యాయం,స్వాభిమానానికి ప్రతిగా నిలిచారని,స్వాతంత్ర సమరయోధుడు గా,రాజ్యాంగ నిర్మాతగా,దళిత బలహీన వర్గాల వికాసానికి పాటుపడ్డారని కొనియాడుతూ,వారి సేవలను స్మరించుకోవాలని,అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన పోరాటం ప్రతితరం గుర్తుంచుకోవాలని అన్నారు.గని అధికారులు బొంకూరి మోహన్, భైరి రమేష్,కిషన్,అజయ్ కుమార్,క్రాంతికుమార్, కార్మిక నాయకులు కొలిపాక సారయ్య, ఎం.ప్రభాకర్ రెడ్డి,నరేష్ కుమార్, టీ.ప్రవీణ్ రెడ్డి, మామిడి సాంబయ్య, వెంకట్రాజం,ఊదరి ఓదయ్య,ఎలిగేటి ఆనందం,రాజకొమురయ్య,అమృత రావు ,రెడ్డి భాస్కర్,మేకల చంద్రమౌళి, సదానందం,లక్ష్మణచారీ,కాంటేవాడ బుగ్గాజీ,రాములు,శ్రీనివాస్, తదితరుల తో పాటు ఉద్యోగులు పాల్గొన్నారు.

## లక్ష్మీ ప్రసాద్ వేములకు అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ బాధ్యతలు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 06 :** రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల జిల్లాలకు తొలి అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్‌గా సిరిసిల్ల పబ్లిక్ ప్రాసిక్యూటర్ లక్ష్మీ ప్రసాద్ వేములను రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ శుక్రవారం నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.అనంతరం ఆయన అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు.

# హుజురాబాద్ మండలంలో పంచాయతీ జోష్

**-20 పంచాయతీలు -149 మంది సర్పంచ్ అభ్యర్థులు**

**-వార్డ్ మెంబర్ బరిలో 552 మంది అభ్యర్థులు**

**-కొందరు నామినేషన్లు ఉపసంహరించుకునే అవకాశం**




**(కోరెం సుధాకర్ రెడ్డి, చురకలు ప్రతినిధి, హుజురాబాద్)**

హుజురాబాద్ మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికల సందడి నెలకొంది. పంచాయతీ ఎన్నికల్లో భారీగా అభ్యర్థులు నామినేషన్లు వేశారు. మూడో ఫేజ్ లో ఈ నెల 17 న పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం 20 గ్రామపంచాతీలకు గాను 149 మంది సర్పంచ్ అభ్యర్థులు, 552 మంది వార్డు సభ్యుల అభ్యర్థులు నామినేషన్ పత్రాలు దాఖలు చేసారు. సింగాపూర్ లో అత్యధికంగా 13 మంది సర్పంచ్ అభ్యర్థులు, పెద్దపాపయ్యపల్లిలో, శాలపల్లిలో 11 మంది, చెల్పూర్లు 10 మంది, ధర్మరాజుపల్లిలో 9 మంది, చిన్నపాపయ్యపల్లి, అంబేద్కర్ నగర్, రాంపూర్, సిర్సపల్లిలో 8 మంది చొప్పున నామినేషన్లు వేశారు. కాగా గ్రామాల్లో ఆయా అభ్యర్థులు ఉధృతంగా ప్రచారం చేస్తున్నారు. ఎన్నికల హామీలు ఇస్తున్నారు. ప్రధాన రాజకీయ పార్టీలు ఈ ఎన్నికలను సవాల్ గా తీసుకుని ప్రచారం చేస్తున్నాయి. బి ఆర్ ఎస్ తరపున ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, బిజెపి తరపున ఈటల రాజేందర్, కాంగ్రెస్ తరపున వొడితల ప్రణవ్ తమ పార్టీ అభ్యర్థులను నిలిపి వారి గెలుపు కోసం కృషి చేస్తున్నారు. అభ్యర్థులు గ్రామాల్లో విందులు ఏర్పాటు చేస్తున్నారు. జోరుగా సమీకరణాలు సాగుతున్నాయి. నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉండడంతో ఆయా పార్టీల నేతలు కొందరు అభ్యర్థులను తమకు అనుకూలంగా విత్ డ్రా చేయించేందుకు పావులు కదుపుతున్నారు. గెలుపును సవాల్ గా తీసుకుని పనిచేస్తున్నారు. డబ్బులు పంచేందుకు కూడా ప్రయత్నాలు ప్రారంభించారు. ఏది ఏమైనా సాధారణ అసెంబ్లీ ఎన్నికలను తలపించేలా హుజురాబాద్ మండలంలో పంచాయతీ సమరం జరుగుతోంది.

# అంబేద్కర్ ఆశయాలు కొనసాగించాలి

**-మాజీ ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్**

**-హుజురాబాద్‌లో అంబేద్కర్ వర్ధంతి**



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, డిసెంబర్ 6 :** భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలు నెరవేర్చేందుకు కృషి చేయాలని ఎస్సి కార్పొరేషన్ మాజీ చైర్మన్ బి ఆర్ ఎస్ సీనియర్ నేత బండ శ్రీనివాస్ అన్నారు. శనివారం హుజురాబాద్ పట్టణంలో అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం జరిగింది. హుజురాబాద్ పట్టణంలోని బస్టాండు కూడలి వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఆయా పార్టీల నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం బండ శ్రీనివాస్ విలేకరులతో మాట్లాడుతూ...మన దేశంలో అత్యధికులు బడుగు బలహీన వర్గాల ప్రజలే ఉన్నారని,వారిని ముందుకు తీసుకు వచ్చేందుకు అంబేద్కర్ రిజర్వేషన్ల విధానం రాజ్యాంగంలో పొందు పరిచారని తెలిపారు. అయన కృషి వల్లే దళిత, బడుగు బలహీన వర్గాల జీవితాల్లో మార్పు వచ్చిందని, అయినప్పటికీ ఇంకా అభివృద్ధికి దూరంగా ఉన్న గ్రామాలు, సంక్షేమ పథకాలకు నోచుకోని నిరుపేదలు ఉన్నారని అయన ఆవేదన వ్యక్తం చేసారు. బడుగు బలహీన వర్గాలకు విద్య, ఉద్యోగాలు అందించి వారిని పేదరికం నుండి బయటపడేసేందుకు ప్రభుత్వాలు కృషి చేయాలని అయన కోరారు.ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నేతలు ముక్కెర రాజు,వేల్పుల రత్నం, సందమల్ల బాబు, వేల్పుల ప్రభాకర్, ఆర్ కె రమేష్, పంజాల శ్రీధర్, మిడిదొడ్డి శ్రీనివాస్, నీరటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాల కోసం కృషి చేయ్యాలి

**-మండలంలో అంబెడ్కర్ వర్ధంతి వేడుకలు**

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం డిసెంబర్ (06) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని గోదుర్, తిమ్మపుర్, తిమ్మపుర్ తండ,యామపుర్, వేములకుర్తి, ఫకిర్ కోండపుర్, బర్దిపుర్, ములరాంపుర్,ఎర్దండి, కోమటికోండా పుర్, వర్షకోండ, డబ్బ, అమ్మకపేట్, ఇబ్రహింపట్నం, కేశాపుర్, కోజన్ కోత్తుర్ గ్రామలలో శనివారం అంబెడ్కర్



వర్ధంతి సందరరేగా అంబెడ్కర్ విగ్రహం వద్ద అంబెడ్కర్ విగ్రహంకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సంధరరేగా పలువురు మాట్లాడుతూ వివక్షకు వ్యతిరేకంగా తన జీవితకాలం పోరాడిన అంబేద్కర్ అజరామర కీర్తిని గుర్తుచేశారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందరరేగా దేశానికి వారందించిన సేవలను, అనితర సాధ్యమైన కృషిని గుర్తు చేసుకున్నారు. అంబెడ్కర్ సంఘ ల అధ్వర్యంలో అంబెద్కర్ వర్ధంతి జరిగింది.ఈకార్యక్రమంలో పలు గ్రామాల ప్రజాప్రతినిధులు ,నాయకులు , పలు సంఘల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ జాతర మహొత్సవం

**-ఉత్సవాలకు ముస్తాబైన స్వామివారి ఆలయం**
**-23వ వార్షికోత్సవం ఉత్సవ ఏర్పాట్లలలో కమిటీ సభ్యులు**
**-డిసెంబర్ 9 న గంగ గౌరి శంకరుల కళ్యాణం**
**-భక్తులకు అన్నప్రసాద వితరణ**






**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం డిసెంబర్ (06) :** కొలిచిన వారికి కొంగు బంగారంగా,అభాగ్యులకు, అనార్తులకు దర్శనమిస్తూ తరింపజేస్తున్న శివపార్వతులు గోదావరి చెంత దర్శన మిస్తాయి ప్రతి శుక్రవారం వేలాదిగా భక్తుల రాకతో ఈ ప్రాంతం జాతరను తలపిస్తుంది.తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ పరిధిలో ఉన్నప్పటికిని ఈ ఆలయ అభివృద్ధికీ గ్రామస్తులు,అలయ అభివృద్ధి కమిటీ సహకారంతో ప్రతి నిత్యం ధూపం దీపం నైవేద్యం పొందుతూ స్వామి వారి భక్తులకు దర్శనమిస్తు వారి కోరికలను తీరుస్తూ ప్రసిద్ధి చెందింది.జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండలంలోని ఎర్దండీ గ్రామం లోని గోదావరి నది తీరంలో శివ పార్వతుల విగ్రహలతో పాటు గంగమ్మ శంకరుల అలయం 23 సవత్సరాల క్రితం గ్రామస్తులు,భక్తులు,దాతల సహకారంతో నిర్మాణం చేశారు. ప్రతిసవత్సరం డిసెంబర్‌లో వార్షికోత్సవం జరపటం ఆనవాయితిగా వస్తోంది.రెండు రోజుల పాటు అలయం లో పుజలు నిర్వహించి స్వామి వారి కళ్యణం అర్చకుల సహకారంతో నిర్వహిస్తున్నరు.మంగళవారం ఉదయం నుండి అలయ ప్రాంగణంలో లోక కళ్యణం కోసం శాంతి యజ్ఞం నిర్వహించి,గంగ గౌరి శంకరుల కళ్యణం నిర్వహిచనున్నారు.అనతరం స్వామి వారు భక్తులకు దర్షనం ఇవ్వగా, మధ్యాహ్నం అలయ ప్రాంగణంలో భక్తులకు అన్న ప్రసాద వితరణ చేయన్నున్నారు.స్వామివారిని దర్శించుకునేందుకు ఉమ్మడి నిజమాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల నుండి భక్తుల తాకిడి అధికంగా ఉంటుందని గ్రామస్తులు పేర్కొన్నారు.ఎలాంటి ఇక్కట్లు కలగకుండా ఉండేందుకు అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు గౌరి శంకర,మల్లికార్జున స్వామి అలయ కమిటి అధ్యక్షుడు నాచుపల్లి రాజ్ కుమార్,అలాయ ఇఓ విక్రమ్ గౌడ్, సభ్యులు,గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు.

**గంగమ్మ జాతరకు అన్ని ఏర్పాట్లు చేశాం**
**నాచుపల్లి రాజ్ కుమార్...అలయకమిటి చైర్మన్**



23 సవత్సరాల నుండి గోదవరి నదితిరం లో ఉన్న గంగగౌరి శంకరుల అలయం లో వార్షిక ఉత్సవాలు జరుగుతున్నయి.స్వామి వారి కళ్యణం లో గ్రామస్తులు, తదితర గ్రామలనుండి భక్తులు వచ్చి ఈ వేడుకలలో పాల్గొంటారు.జాతరకుఅన్ని ఎర్పాట్లలను చేశాం.కొలిచిన వారికి కోంగు బంగారంగా

**ఓంకార్ శర్మ..అలయ అర్చకులు**



గోదావరి నదితిరంలో ఉన్న గంగా గౌరి శంకరుల ఆలయానికి భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. ప్రతి సోమ, శుక్రవారలలో ఇక్కడికి వందల సంఖ్యలో భక్తులు రావడం స్వామివారిని పూజించడం జరుగుతుంది.స్వామివారు కొలిచిన వారికి కొంగుబంగారంగా నిలుస్తున్నారు.

**భక్తుల సహకరంతో ఉత్సవాలు**
**అక్కినపెల్లి శంకర్ ఉత్సవకమిటీ సభ్యులు**



ప్రతి సవత్సరం గంగమ్మ జాతర ఉత్సవాలు గ్రామస్తుల, భక్తుల,దాతల సహకారంతో అభివృద్ధి చేసి ప్రతి సవత్సరం ఉత్సవాలు నిర్వహిస్తున్నం అలయం ప్రసిద్ధి చెందింది భక్తులు అదికంగా వచ్చి పుజలు చేస్తున్నారు.

### ఆర్ఎంపి పిఎంపి అసోసియేషన్

# జిల్లా అధ్యక్షునిగా కుసుమ శంకర్

**చురకలు విలేఖరి పెగడపల్లి, డిసెంబర్ 06 :** ఆర్.ఎం.పి పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షునిగా కుసుమ శంకర్ ఎకగ్రీవంగా ఎన్నికయ్యారు. పెగడపల్లి మండల కేంద్రంలో సీనియర్ గ్రామీణ వైద్యులుగా కుసుమ శంకర్ సేవలు అందిస్తున్నారు. ఆర్ఎంపి. పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ జోనల్ కమిటీ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కేంద్రంలో భాగ్యరాజ్ ఫంక్షన్ హాల్ లో శనివారం నిర్వహించిన జగిత్యాల జిల్లా ఎన్నికలలో



జిల్లా అధ్యక్షునిగా కుసుమ శంకర్ ఎన్నికయ్యారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 06 :** ఎల్లారెడ్డిపేట మండల వ్యాప్తంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాలను స్థానిక అంబేద్కర్ సంఘాలు కాంగ్రెస్ బిఆర్ఎస్,బిజెపి దళిత సంఘాల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వివిధ పార్టీల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అంబేద్కర్ విగ్రహానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, ఏఎంసి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమ్మిరి శెట్టి తిరుపతి,సీనియర్ జర్నలిస్ట్ బండారి బాల్రెడ్డి, ఎస్సీ రిజర్వ్ స్థానం నుండి సర్పంచ్ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న ఎడ్ల రాజకుమార్ , చెన్ని బాబు గడ్డం జితేందర్, వార్డు సభ్యులుగా పోటీ చేస్తున్న అంతేర్పుల గోపాల్ పందిళ్ళ శ్రీనివాస్ గౌడ్ మేండే శ్రీనివాస్ యాదవ్, పిట్ల రాజు, రోడ్డ సతీష్,మేడి నర్సింలు,లింగాలరామచందర్,మేడిసుదర్శన్,తదితరులు పాల్గొని అంబేద్కర్కు పూలమాలలు వేసి నివాళులర్పించారు,అంబేద్కర్ లేనిదే రాజ్యాంగం లేదని,అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తామని నినాదాలు చేశారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి



**చురకలు విలేకరి, కోరుట్ల, డిసెంబర్ 6 :** భారత రాజ్యాంగ నిర్మాతగా భారతదేశ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహోన్నత కీర్తి శిఖరం భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందరరేగా ఆ మహనీయునికి కోరుట్ల బీజేపీ పట్టణ శాఖ తరుపున నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శులు చెట్లపెల్లి సాగర్ ఎర్ర రాజేందర్ జిల్లా కార్యదర్శి కస్తూరి లక్ష్మీ నారాయణ మాజీ కౌన్సిలర్లు ఫ్లోర్ లీడర్.మడవేని నరేష్ కౌన్సిలర్. పెండం గణేష్, ఇందూరి సత్యం, జిల్లా నాయకులు సూదవేని మహేష్ తిరుమల వాసు పోతుగంటి శ్రీనివాస్ ఉపాధ్యక్షులు మైదం సత్యనారాయణ గుంటుక నాగరాజు బీజేవైఎం పట్టణ అధ్యక్షులు కళల సాయి చందు బీజేవైఎం నాయకులు రాగం శెట్టి సాయి కంఠం శ్రీను బీజేపీ బీజేవైఎం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బొప్పాపూర్ గ్రామ సర్పంచ్‌గా పోటీ చేస్తున్న నన్ను ఆశీర్వదించండి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట డిసెంబర్ 06 :** గ్రామము బాగుండాలి ,గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకునే వ్యక్తులము మేము.గ్రామాన్ని అన్నివిధాల అభివృద్ధి చేసే అవకాశం మాకు కల్పించండి. మందుకు, విందుకు ఆశపడి మీ విలువయిన ఓటును అమ్ముకోకండి.గ్రామ అభివృధి కి మీరే అడ్డంకిగా మారకండి.ఓటరు మహాశయులారా ఒక్క అవకాశం మాకు ఇవ్వండి.మీ ఓటు వేసి గెలిపించండి.గ్రామంలోని అన్ని అభివృద్ధి పనులను మనందరం కలిసి సమిష్టిగా చేసుకుందాం.ఈ సారి మాకు అవకాశం ఇచ్చి సర్పంచ్ గా గెలిపించాలని మా విజ్ఞప్తి.

# పంచాయతీ ఎన్నికలకు పోలీసుల పటిష్ఠ ఏర్పాట్లు

### -అసిఫ్ నగర్‌లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహణ

**చురకలు ప్రతినిధి కరీంనగర్, డిసెంబర్ 06 :** కరీంనగర్ జిల్లాలో మూడు విడతల్లో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భేగా, ముఖ్యంగా తొలి విడత పోలింగ్ జరగనున్న ప్రాంతాలపై జిల్లా పోలీసు యంత్రాంగం ప్రత్యేక ద ృష్టి సారించింది. జిల్లా ప్రజలు ఎలాంటి భయం, ప్రలోభాలు లేకుండా స్వేఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా విశ్వాసం కల్పించేందుకు జిల్లా కమిషనర్ ఆఫ్ పోలీస్ (సీపీ) మరియు ఇతర ఉన్నతాధికారులు పటిష్టమైన చర్యలు చేపట్టారు.మొదటి విడతలో ఎన్నికలు జరగనున్న చొప్పదండి, రామడుగు, గంగాధర, కొత్తపల్లి, కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ల పరిధిలో శాంతిభద్రతలను పర్యవేక్షించేందుకు సీపీ మరియు పోలీసు అధికారులు క్షేత్రస్థాయిలో




పర్యటిస్తున్నారు.

**కొత్తపల్లి అసిఫ్ నగర్‌లో ఫ్లాగ్ మార్చ్**

ఈ పర్యవేక్షణలో భాగంగా, కొత్తపల్లిలోని అసిఫ్ నగర్‌లో పోలీసులు భారీ ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.స్థానిక ప్రజలతో సమావేశాన్ని కూడా ఏర్పాటు చేశారు. స్వేచ్ఛాయుత ఓటు హక్కు వినియోగం: స్థానిక ప్రజలు ఎటువంటి ప్రలోభాలకు, భయ భ్రాంతులకు లోను కాకుండా స్వేఛగా, నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అధికారులు అవగాహన కల్పించారు. ఎన్నికల నియమావళి గురించి ప్రజలకు స్పష్టంగా తెలియజేశారు. నిబంధనల ఉల్లంఘనలను సహించేది లేదని హెచ్చరించారు.ఎన్నికల ప్రక్రియ అంతటా శాంతిభద్రతలు పటిష్టంగా ఉండేలా పోలీసులు అహర్నిశలు పనిచేస్తున్నారని,ప్రజలు సహకరించాలని కోరారు.ఈ ఫ్లాగ్ మార్చ్ మరియు అవగాహన కార్యక్రమంలో రూరల్ ఏసీపీ విజయకుమార్, కొత్తపల్లి ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్, ఎస్సైలు సాంబమూర్తి, సంజీవ్ లతో పాటు క్విక్ రియాక్షన్ టీం సిబ్బంది, స్థానిక పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# గ్రామ పంచాయతీ ఎన్నికలకు పటిష్ట భద్రత

### -కరీంనగర్ సీపీ గౌష్ ఆలం సమీక్ష
### ఎన్నికల నియమావళి ఉల్లంఘనపై కఠిన చర్యలు

**చురకలు ప్రతినిధి,కరీంనగర్, డిసెంబర్ 06 :** గ్రామ పంచాయతీ ఎన్నికలను నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పటిష్ట చర్యలు చేపట్టింది.శనివారం నాడు కమిషనరేట్ కార్యాలయంలోని కానారేన్స్ హాలులో పోలీస్ కమిషనర్ (సీపీ) గౌష్ ఆలం పోలీసు అధికారులందరితో సమీక్షా సమావేశం నిర్వహించి, భద్రతా ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు.

**ఎన్నికల భద్రతకు ప్రత్యేక ప్రణాళిక**

సమావేశంలో సీపీ మాట్లాడుతూ, ఎన్నికల బందోబస్తు ప్రణాళిక అమలుపై స్టేషన్ హౌస్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సమస్యాత్మక కేంద్రాలు మరియు ఓటర్ల



సంఖ్య ఆధారంగా పోలీసు బలగాలను కేటాయించాలని సూచించారు. ఎన్నికల విడతల వారీగా అన్ని రూట్‌లలో పెట్రోలింగ్ వాహనాలను కేటాయించేందుకు ప్రణాళిక రూపొందించారు. సిబ్బంది కేటాయింపులపై పూర్తిస్థాయిలో సమీక్షించి, వారికి అవసరమైన శిక్షణ అందించాలని ఆదేశించారు.

**ఫ్లాగ్ మార్చ్‌లు - అవగాహన**

ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాలను తప్పనిసరిగా నిర్వహించాలని సీపీ ఆదేశాలు జారీ చేశారు. ఈ మార్చ్‌లలో స్థానిక ప్రజలకు ఎటువంటి ప్రలోభాలకు, భయ భ్రాంతులకు లోను కాకుండా స్వేఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే, ఎన్నికల నియమావళిపై కూడా ప్రజలకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

**రౌడీ షీటర్లపై కఠిన చర్యలు**

శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ఉండేందుకు, కమిషనరేట్ పరిధిలోని రౌడీ షీటర్ల బైండోవర్‌లను పూర్తిగా పూర్తి చేశామని సీపీ వెల్లడించారు. వారి కదలికలపై నిరంతరం నిఘా ఉంచేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

**ఎన్నికల నియమావళి ఉల్లంఘనపై కఠిన చర్యలు**

గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి సీపీ గౌష్ ఆలం నిర్వహించిన సమీక్షా సమావేశంలో, ఎన్నికల నియమావళిని ఉల్లంఘించే వ్యక్తులు లేదా పార్టీల ప్రతినిధులపై చట్ట ప్రకారం కఠినమైన కేసులు నమోదు చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రలోభాలు, బెదిరింపులు లేదా హింసాత్మక చర్యలకు పాల్పడే వారిపై ఏమాత్రం ఉపేక్ష చూపకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని, తద్వారా ఎన్నికలు నిష్పక్షపాతంగా మరియు శాంతియుత వాతావరణంలో జరిగేలా చూడాలని సీపీ అధికారులను గట్టిగా ఆదేశించారు.ఎన్నికలు ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసేందుకు ప్రజలు మరియు రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలీసు అధికారులకు పూర్తిగా సహకరించాలని సీపీ గౌష్ ఆలం విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ, భీంరావు, ఏసీపీలు శ్రీనివాస్, మాధవి, విజయ కుమార్, శ్రీ వెంకటస్వామి, యాదగిరి స్వామి, వేణుగోపాల్, వాసాల సతీష్‌తో పాటు ఇతర అధికారులు, ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

## నిరరేయంగా నిష్పక్షపాతంగా
# ఓటు హక్కు వినియోగించుకోవాలి



### -గోదావరిఖని ఏసిపి మడత రమేష్

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 6 :** ఈనెల 11న జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో నిష్పక్షపాతంగా నిరరేయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి అని గోదావరిఖని ఏసిపి మడత రమేష్ అన్నారు.ఎన్నికల సందరరేగా ప్రజలందరూ తమ ఓటు హక్కును స్వేఛారేయుత వాతావరణంలో వినియోగించుకునేలా పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా,నిష్పక్షపాతంగా నిర్వహించేందుకుముందస్తు భద్రత చర్యలలో భాగంగా మంథని సర్కిల్ పోలీస్ ఆధ్వర్యంలో లద్నపూర్,రామకృ ష?పూర్, పుట్టపాక,అడివి సోమనపల్లి, గ్రామాలలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎన్నికల కోడ్) పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గోదావరిఖని ఏసిపి ఎం రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రజలు, అభ్యర్థులు, పార్టీ ప్రతినిధులకు యువత కు ప్రత్యేకంగా ఎన్నికల నిబంధనలు, మార్గదర్శకాలు వివరించి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.... ఎన్నికల సందరరేగా ఎటువంటి ఆరోపణలకు, గొడవలకు, అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా ఎన్నికలు జరగాలని దానికి అందరూ పోలీస్ వారికీ సహకరించాలని సూచించారు.ఎన్నికల కమిషన్ నిబంధ నలను అమలు చేస్తూ, ప్రచారాలు సమయంలో,పోలింగ్‌ను ముందురోజు, పోలింగ్ రోజు, ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు.ఎన్నికల సమయంలో డబ్బు, మద్యం, బహుమతుల రూపంలో ప్రలోభాలు తీసుకోవడం చట్టపరంగా నేరమని వివరించారు. గ్రామంలో శాంతిని భంగం చేసే ఏదైనా పరిస్థితులు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని గ్రామస్తులను కోరారు. యువత సమాజంలో మార్పుకు దారి చూపే శక్తిగా పేర్కొంటూ, వారు అక్రమ పద్ధతులకు దూరంగా ఉండి స్వఛమైన ఎన్నికల ప్రక్రియకు సూచించారు. ఎన్నికల సమయంలో పాటించాల్సిన నిబంధనలు, నిషేధిత చర్యలు, డబ్బు/మద్యం పంపిణీ, బెదిరింపులు, పోలింగ్ బూత్ ల వద్ద ప్రభావం చూపే చర్యలు, సామాజిక మాధ్యమాల దుర్వినియోగం వంటి అంశాలపై స్పష్టమైన సూచనలు చేశారు. ఎలాంటి అక్రమ చట్ట వ్యతిరేకమైన, ఎన్నికల ఉల్లాంఘన చర్యలు జరిగిన వెంటనే డయాల్ 100, స్థానిక పోలీస్ కు సమాచారం ఇవ్వాలని ప్రజలకు కోరారు. ఎవ్వరు కూడా చట్టాన్ని చేతిలోకి తీసుకుని దాడులకు గొడవలకు పాల్పడడం చేయకూడదు అన్నారు. అభ్యర్థులు, మద్దతుదారులు శాంతి భద్రతలను కాపాడుతూ ఎన్నికల చట్టాలను గౌరవించాలి అని హెచ్చరించారు.ఎన్నికల సమయంలో అల్లర్లు, హింసాత్మక చర్యలు, ప్రతిష్టాభంగ ప్రచారాలు చేస్తే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ఇతరుల మనోభావాలను దెబ్బ తీసేలా సోషల్ మీడియాలో ప్రసారం చేస్తే కేసులు నమోదు చేస్తామని, సోషల్ మీడియా ద్వారా హానికరమైన ఉద్రిక్తతలకు దారి తీసే పోస్టులు షేర్ చేసిన కూడా బాధ్యులపై చర్యలు తప్పవన్నారు. రాత్రి వేళలో గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహించ వద్దని.. నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలని సూచించారు. ఏసిపి వెంట మంథని సీఐ బి. రాజు, మంథని ఎస్ ఐ రమేష్, రామగిరి ఎస్ ఐ శ్రీనివాస్, ముత్తారం ఎస్ ఐ రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఈశ్వరాచారి కుటుంబానికి రూ. కోటి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

### -బీసీ జేఏసీ జిల్లా చైర్‌పర్సన్ దాసరి ఉష డిమాండ్

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ డిసెంబర్ 6 :** బీసీ రిజర్వేషన్ల కోసం హైదరాబాద్‌లో ఆత్మాహుతి చేసుకున్న ఈశ్వరాచారి కుటుంబానికి ప్రభుత్వం



రూ.కోటి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని బీసీ జేఏసీ పెద్దపల్లి జిల్లా చైర్ పర్సన్ దాసరి ఉష డిమాండ్ చేశారు . శనివారం పెద్దపల్లి జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ కోయ శ్రీహర్ష ను కలిసి బీసీల పట్ల జరుగుతున్న సామాజిక దాడులను వెంటనే నిలిపి వేయాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. అనం తరం మీడియాతో మాట్లాడుతూ ఇటీవల నల్గొండ జిల్లా కేంద్రంలో జనరల్ స్థానంలో పోటీకి నామినేషన్ వేసిన బీసీ అభ్యర్థి భర్త పట్ల జరిగిన అనాగరిక సంఘటన సభ్య సమాజానికి సిగ్గుచేటన్నారు.బీసీ రిజర్వేషన్లను కోరుతూ ఈశ్వరాచారి ఆత్మబలిదానం తీవ్రంగా కలచి వేసింద న్నారు.ఇది ముమ్మాటికి ప్రభుత్వ హత్యేనని ఆమె ఆరోపించారు. ప్రభుత్వం ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ ఈశ్వరాచారి కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియాతో పాటు,వారి కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు .కేంద్ర,రాష్ట్ర ప్రభు త్వాలు బీసీ రిజర్వేషన్ల పేరిట కల్లబొల్లి కబుర్లు చెబుతూ కాలం వెళ్లదీస్తున్నారని మండిపడ్డారు. బీసీ బిడ్డలు ప్రాణాలను తీసుకొని బొందలో పడటం కాదని,ఆ పార్టీలనే బొంద పెట్టాలని పిలుపు నిచ్చారు. బీసీలను సంఘటితం చేస్తూ ఒక్కతాట పైకి తీసుకువచ్చి బీసీ రిజర్వే షన్లు సాధిస్తా మని పేర్కొన్నారు. ఇందుకు గాను బీసీ బిడ్డలు ఇంటికొకరు ఉద్యమ బాట పట్టా లని ఆమె విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్ర మంలో బీసీ జేఏసీ వైస్ చైర్మన్ కొండి సతీష్, జిల్లా కన్వీనర్లు సతేంద్ర కొమురయ్య, సిరవేని స్వప్న, మిట్టపల్లి శ్రీనివాస్, కలవేని రవి, విశ్వకర్మ జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.